www.ninadam.co.in

నినాదం

నిఖార్సైన జర్నలిజం

సోమవారం 3-6- 2024 | తెలంగాణ ప్రాంతీయం | పేజీలు : 08

## రేపే పాలిసెట్ ఫలితాలు విడుదల

**హైదరాబాద్:** డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన పాలిసెట్ ప్రవేశ పరీక్ష ఫలితాలు సోమవారం విడుదల కానున్నాయి. విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం మధ్యాహ్నం 12 గంటలకు ఈ ఫలితాలను విడుదల చేస్తారు. పాలిసెట్ పరీక్షను మే 24న నిర్వహించారు. ఈ పరీక్షకు మొత్తంగా 92,808 విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకోగా, 82,809 (89.23శాతం) విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. వీరికి సంబంధించిన ఫలితాలు, ర్యాంకుల ఆధారంగా ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫిషరీస్, హార్టికల్చర్ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు. పాలిసెట్ ఫలితాలను https://sbtet.telangana.gov.in వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చు.

## ప్రభాకర్ రావును కలిసినట్లు
# రుజువు చేస్తావా

### లేకుంటే మంత్రి ముక్కు నేలకు రాయాలి - కోమటిరెడ్డికి హరీష్ రావు సవాల్

**హైదరాబాద్:**తాను అమెరికాలో విశ్రాంత ఐపీఎస్ అధికారి ప్రభాకర్‌రావును కలిసినట్టు రుజువు చేస్తే ముక్కు నేలకు రాస్తానని బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు సవాల్ చేశారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తనపై చేసిన ఆరోపణలపై భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రంగా స్పందించారు. 'నేను.. అమెరికా వెళ్లి విశ్రాంత ఐపీఎస్ అధికారి ప్రభాకర్‌రావును కలిసినట్టు రుజువు చేస్తే అమరవీరుల స్తూపం వద్ద ముక్కు నేలకు రాయడానికి సిద్ధం. రుజువు చేయకపోతే మంత్రి కోమటిరెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పి అమరవీరుల స్తూపం వద్ద ముక్కు నేలకు రాయాలని డిమాండ్ చేశారు.

మిగతా 2లో...







## మల్లన్న క్షేత్రంలో భక్తుల సందడి

**చేర్యాల, జూన్ 2 :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారి క్షేత్రం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. శనివారం సాయంత్రం కొమురవెల్లికి చేరుకున్న భక్తులు ప్రైవేటు, ఆలయ నిర్వహణలో ఉన్న దాతల గదులను అద్దెకు తీసుకుని రాత్రికి బస చేశారు. అనంతరం ఆదివారం వేకువ జామునే నిద్రలేచి కోనేటిలో పవిత్రంగా స్నానాలు అచరించారు. స్వామి వారిని దర్శించుకోవడంతో పాటు అభిషేకాలు, పట్నాలు, అర్చన, ప్రత్యేక పూజలు, ఒడి బియ్యం, కేశ ఖండన, గంగరేగు చెట్టు వద్ద ముడుపులు తదితర మొక్కులు తీర్చుకున్నారు. పాటు కొరికలు తీర్చాలని స్వామి వారిని వేడుకున్నారు. మహిళల భక్తిశ్రద్ధలతో బోనాలు తయారు చేసి కొండ పైన ఉన్న ఎల్లమ్మ తల్లికి బొనాలు సమర్పించారు.మరి కొందరు రాతి గీరల వద్ద ప్రదక్షణలు, కొడెల స్ధంబం వద్ద కొడెలు కట్టి పూజలు, గంగరేగు చెట్టు వద్ద ముడుపులు కట్టి తమ కొరికలు తీర్చాలని స్వామి వారిని వేడుకున్నారు.

### కౌంటింగ్‌కి అన్ని రకాల ఏర్పాట్లు
# సిద్ధం : కలెక్టర్

### మూడంచెల భద్రత ఏర్పాటు చేశాం : పోలీస్ కమీషనర్ సునీల్ దత్



**పాలేరు జూన్ 2 (నినాదం న్యూస్):** ఖమ్మం లోకసభ సాధారణ ఎన్నికల ఓట్ల కౌంటింగ్ కు పకడ్బందీ ఏర్పా ట్లు చేసినట్లు ఖమ్మం లోకసభ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. ఆదివారం ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్‌లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలోని కౌంటింగ్ కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన మీడియా సెంటర్లో పోలీస్ కమిషనర్ సునీల్ దత్‌తో కలిసి రిటర్నింగ్ అధికారి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ, ఖమ్మం లోకసభ నియోజకవర్గానికి సంబంధించి, అన్ని అసెంబ్లీ సెగ్మెంట్ల ఓట్ల లెక్కింపు పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో చేపడుతున్నట్లు తెలిపారు. ఖమ్మం లోకసభ పరిధిలో 7 అసెంబ్లీ సెగ్మెంట్లు ఉన్నట్లు, 7 అసెంబ్లీ సెగ్మెంట్లకు 7 కౌంటింగ్ హాళ్లు, పోస్టల్ బ్యాలెట్ల కొరకు ఒక హాల్, మొత్తం 8 కౌంటింగ్ హాళ్లు సిద్ధం చేశామన్నారు.

మిగతా 2లో...

### తెలంగాణ ఇచ్చింది...
# తెచ్చింది కాంగ్రెస్సే..!

- అమరవీరుల త్యాగఫలితం ప్రత్యేక రాష్ట్రం
- బీఆర్ఎస్ హయంలో కలలు కలలుగానే మిగిలాయి
- కాంగ్రెస్ ప్రభుత్వంలో వాటన్నింటిని సాకారం చేస్తాం
- అవతరణ వేడుకల్లో రామసహాయం రఘురాం రెడ్డి, రాయల నాగేశ్వరరావు

**పాలేరు మే 2(నినాదం న్యూస్):** తెలంగాణ ఇచ్చింది... తెచ్చింది కాంగ్రెస్సేనని, ఆనాడు తెలంగాణ కోసం ఎంతోమంది అమరవీరులు ప్రాణత్యాగం చేసుకుంటూ ఉంటే చలించిపోయి ప్రత్యేక రాష్ట్ర కలను సాకారం చేసిన ఘనత సోనియాగాంధీకి దక్కుతుందని ఖమ్మం పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో రఘురాం రెడ్డి, కూసుమంచిలోని క్యాంపు కార్యాలయంలో రాయల నాగేశ్వరరావు తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా ఆదివారం జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఖమ్మంలో

మిగతా 2లో...



## తెలంగాణ ఇచ్చింది... తెచ్చింది కాంగ్రెస్సే..!

రఘురాం రెడ్డి, కూసుమంచిలో రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ.... సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటి వరకు ఒక్కంటే ఒక్క కల కూడా నెరవేరలేదన్నారు. బీఆర్ఎస్ హయంలో అన్ని వర్గాల వారి కలలు కలలుగానే మిగిలిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు రాష్ట్రంలో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం, జూన్ 4వ తేదీన కేంద్రంలో ఏర్పడబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో అవి సాకారం అవుతాయన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం తెచ్చుకున్న ఈ తెలంగాణలో వాటన్నింటిని కాంగ్రెస్ ప్రభుత్వం నిజం చేసి చూపిస్తుందని స్పష్టం చేశారు. ఎవరూ అధైర్యపడొద్దని ప్రతి ఒక్కరి కలను సాకారం చేసే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వనిదని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మినారాయణ, టీపీసీసీ సభ్యులు ధరావత్ రామ్మూర్తి నాయక్, కార్పొరేటర్లు దొడ్డా నగేష్ యాదవ్, మలీదు జగన్, రఫీదా బేగం, నాయకులు ముస్తఫా, కొప్పెర ఉపేందర్, మందడపు తిరుమలరావు, కృష్ణమూర్తి, మియాభాయ్, కొంగర జ్యోతిర్మయి, కూసుమంచి ఎంపీపీ శ్రీనివాస్, మట్టె గురవయ్య, మాదాసు ఉపేందర్, జొన్నలగడ్డ రవి, బజ్జూరి వెంకట్ రెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, జూకూరి గోపాలరావు, బారి వీరభద్రం, ఇంటూరి పుల్లయ్య, చంద్రమోహన్, వెంకటరత్నం, శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు, పెంద్ర అంజయ్య అజ్మీరా అశోక్ నాయక్, కొప్పుల చంద్రశేఖర్, బోడా శ్రావణ్, తమ్మినేని నవీన్, ఏనుగు మహేష్, ఉత్తేజ్, స్వరూప, శ్రీ కళా రెడ్డి, కర్లపూడి భద్రకాళి, తిరుపతమ్మ, వేములసీత, చంద్రు నాయక్, కానుగుల రాధాకృష్ణ, చల్లా రామకృష్ణ రెడ్డి, తాళ్లూరి రాము, జిలానీ, మొగిలిచర్ల సైదులు, కాంపాటి రమేష్, తోట ప్రసాద్, రమాదేవి, ఎయిర్ టెల్ నరసింహారావు, ఎ.వి.నాగేశ్వరరావు, నాగరాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభాకర్ రావును కలిసినట్లు రుజువు చేస్తావా

ముఖ్యమంత్రి, మంత్రులు అబద్దాలతో ప్రభుత్వాన్ని నడుపుతున్నారని చెప్పడానికి కోమటిరెడ్డి ఆరోపణ ఒక ఉదాహరణ. నేను కుటుంబ సభ్యులతో కలిసి విదేశాలకు వెళ్లింది వాస్తవం. కానీ, అమెరికా వెళ్లినట్టు, ప్రభాకర్‌రావును కలిసినట్టు మంత్రి మాట్లాడారు. ఏ దేశం వెళ్లాను, ఏ హోటల్‌లో ఉన్నాను.. తదితర వివరాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నా. పాస్‌పోర్ట్ సహా ఇతర వివరాలు తీసుకొని బహిరంగ చర్చకు వస్తా, అందులో ఇమిగ్రేషన్ ఇన్ అండ్ అవుట్ వివరాలు ఉంటాయి. కనీస జ్ఞానం లేకుండా పబ్లిసిటీ కోసం కోమటిరెడ్డి మాట్లాడటం చౌకబారుతనం అని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. మంత్రి కోమటిరెడ్డి ఆదివారం మీడియాతో మాట్లాడుతూ.. మాజీ మంత్రి హరీశ్‌రావు దొంగచాటుగా అమెరికా వెళ్లి వచ్చారని ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ చేసిన ప్రభాకర్‌రావును కలవడానికే హరీశ్‌రావు అమెరికా వెళ్లారని, ఇండియా రాకుండా ఆపేందుకు కేసీఆర్ పంపించారని ధ్వజమెత్తారు. ప్రభాకర్‌రావు అప్రూవర్‌గా మారితే ఇబ్బంది అవుతుందని కేసీఆర్ భయపడుతున్నారని ఆరోపించారు.

## రైతులకు అందుబాటులో డిజిటల్ సేవలు

### సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు

**కారేపల్లి, జూన్ 02 (నినాదం న్యూస్):** కారేపల్లి సోసైటీ కార్యాలయంలో రైతులకు కావల్సిన డిజిటల్ సేవలు అందుబాటులోకి తేనున్నట్లు సోసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు తెలిపారు. ఆదివారం సోసైటీ కార్యాలయంలో తెలంగాణ అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని ఎగరవేసిన అనంతరం చైర్మన్ మాట్లాడుతూ.. సోసైటీ ద్వారా వివిధ రకాల డిజిటల్ సేవలు అందించటానికి త్వరలో సీఎస్‌సీ(కామన్ సర్వీస్ సెంటర్) ను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. దీని ద్వారా ఫాన్ కార్డు పొందటం, రైతులకు కావల్సిన ఎరువులు, వివిధ బ్యాంకులకు సంబంధించి లావాదేవీలు చేయటం వంటి అనేక సేవలు అందించటం జరుగుతుందన్నారు. రైతులకు నిత్యం విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉండేలా పాలకవర్గం చర్యలు తీసుకుందన్నారు. జనుము, వరి విత్తనాలను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. కారేపల్లి సోసైటీ ద్వారా రైతులకు 19.30 కోట్ల రుణాలు అందించటం జరిగిందన్నారు. రైతు సోదరులు తప్పని సరిగా తమ రుణాలను రెన్యూవల్ చేసుకోవటం ద్వారా ప్రభుత్వ ఇచ్చిన రుణమాఫీ పైకం తీసుకోవటానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సోసైటీ ఉపాధ్యక్షులు దారావత్ మంగీలాల్ నాయక్, డైరక్టర్లు అడ్డగోడ ఐలయ్య, బానోత్ హీరాలాల్, తోటకూరి రాంబాబు, మర్సకట్ల రోషయ్య, కొత్తూరి రామారావు, డేగల ఉపేందర్, కార్యదర్శి బొల్లు హన్మంతరావు,రైతులు దుగ్గినేని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు..

# కౌంటింగ్‌కి అన్ని రకాల ఏర్పాట్లు సిద్ధం : కలెక్టర్

ప్రతి హాల్లో 14 టేబుళ్లు ఏర్పాటు చేయగా, ఖమ్మం అసెంబ్లీ సెగ్మెంట్ కౌంటింగ్ హాల్లో 18 టేబుళ్లు ఏర్పాటుచేశామన్నారు. ప్రతి టేబుల్ కి ఒక కౌంటింగ్ సూపర్వైజర్, ఒక కౌంటింగ్ అసిస్టెంట్, ఒక మైక్రో అబ్జర్వర్ ఉంటారని ఆయన తెలిపారు. ఖమ్మం లోకసభ నియోజకవర్గంలో మొత్తం 16 లక్షల 31 వేల 39 మంది ఓటర్లు ఉండగా, 12 లక్షల 41 వేల 135 మంది ఓటుహక్కు వినియోగించుకు న్నారన్నారు. 10 వేల 687 పోస్టల్ బ్యాలెట్లు ఉండగా, ఆదివారం వరకు 430 ఇటిపిబిఎస్ ద్వారా ఓట్లు పోలయినట్లు ఆయన అన్నారు. కనిష్టంగా అశ్వారా వుపేట అసెంబ్లీ సెగ్మెంట్ లో 184 పోలింగ్ కేంద్రా లుండగా, కౌంటింగ్ ప్రక్రియ 13 రౌండ్లలో, గరిష్టంగా సత్తుపల్లి, పాలేరు అసెంబ్లీ సెగ్మెంట్లకు 290, 294 పోలింగ్ కేంద్రాలు వున్నందున 21 రౌండ్లలో కౌంటిం గ్ పూర్తవనున్నట్లు ఆయన తెలిపారు. సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు వివిప్యాట్‌ల కౌంటింగ్ ర్యాండంగా చేపట్టనున్నట్లు ఆయన అన్నారు. మధ్యాహ్నం 3 నుండి సాయంత్రం 4 గంటల మధ్య కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యేలా కార్యాచరణ చేసినట్లు ఆయన అన్నారు. ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. 600 మంది కౌంటింగ్ సిబ్బంది, 600 మంది సీలింగ్, సహాయక సిబ్బంది, 250 మంది పోలీసులు, మొత్తంగా 1500 మంది కౌంటింగ్ ప్రక్రియలో విధులు నిర్వర్తిస్తున్నట్లు ఆయన అన్నారు. అభ్యర్థులు 565 మంది కౌంటింగ్ ఏజెంట్లను ప్రతిపాదించినట్లు, వీరందరికి పాసులు ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు. మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు, లిక్విడ్ పదార్థాలు కౌంటింగ్ హాల్లోకి అనుమతి లేదన్నారు. ఫలితాల వెల్లడి, సమాచారం వేగంగా చేరుటకు ఏర్పాట్లు చేశామన్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద ఎల్ఇడి లు ఏర్పాటుచేసి, ఫలితాలు ప్రదర్శించనున్నట్లు, అదేవిధంగా నగరంలోని క్రొత్త బస్టాండ్, పాత బస్టాండ్, రైల్వే స్టేషన్, వైరా బస్ స్టేషన్, సత్తుపల్లి బస్ స్టేషన్ వద్ద ఎల్ఇడి తెరలు ఏర్పాటు చేసి, ఫలితాలు ఎప్పటికప్పుడు అందజేయనున్నట్లు ఆయన అన్నారు. ఎన్నికల సంఘం ఎన్కోర్ సాఫ్ట్ వేర్ ద్వారా ఫలితాలు ఎప్పటికప్పుడు వెబ్సైట్ లో చూడవచని ఆయన అన్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద అంబులెన్స్, ప్రత్యేక వైద్య శిబిరం, ఫైర్ సేవలు అందుబాటులో ఉంచామన్నారు. కౌంటింగ్ రోజున సిబ్బంది ఉదయం 5 గంటలకు, ఏజెంట్లు ఉదయం 6 గంటల వరకే కౌంటింగ్ కేంద్రానికి చేరుకోవాలని, స్ట్రాంగ్ రూమ్ లను ఉదయం 5 గంటలకు పరిశీలకులు, అభ్యర్థులు, ప్రతినిధుల సమక్షంలో తెరవడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ, కౌంటింగ్ కేంద్రం వద్ద మూడంచెల భద్రత ఏర్పాటు చేశామన్నారు. ఏసీపీ, ప్రత్యేక బలగాలు కేటాయించా మన్నారు. కౌంటింగ్ ప్రక్రియ తర్వాత వైరా, రూరల్, నగరంలో సమస్యాత్మక ప్రాంతాలు గుర్తించి, గొడవలు జరిగే ఆస్కారం ఉన్న ప్రాంతాల్లో భద్రతా దళాలను మోహరిస్తామన్నారు. స్టాఫ్, ఏజెంట్లు, మీడియా కు ప్రవేశాలు, పార్కింగ్ ఏర్పాట్లు చేశామన్నారు. మీడియా ప్రవేశానికి ప్రత్యేక గేట్ ఏర్పాటు చేశామన్నారు. మీడియా వారికి ఎన్నికల సంఘం చే జారిచేయబడిన అథారిటీ లెటర్స్ ఉన్నవారికి ప్రవేశం వుంటుందన్నారు. ప్రవేశం వద్ద ప్రిస్కింగ్ చేపడతామని, తనిఖీల అనంతరం అనుమతి ఉంటుందని, ఫోన్లు క్లోక్ రూం లో ఉంచాలన్నారు. పోస్ట్ కౌంటింగ్ గొడవలు జరిగితే, సమాచారం ఇవ్వాలని ఆయన అన్నారు. ప్రశాంతంగా కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యేలా సహకరించాలని పోలీస్ కమిషనర్ తెలిపారు.

# గాజులరామారం చౌరస్తాలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### జాతీయ జెండా ఎగురవేసిన బిజెపి నేతలు

**కుత్బుల్లాపూర్, జూన్ 2 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గాజులరామారం చౌరస్తా లో జాతీయ జెండాను ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ డా ఎస్ మల్లారెడ్డి, గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి, జిల్లా ప్రధాన కార్యదర్శులు గిరివర్ధన్ రెడ్డి, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు కట్టా కుమార్, డివిజన్ అధ్యక్షులు సాయినాథ్ నేత తో కలిసి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువమోర్చా సోషల్ మీడియా కన్వీనర్ రేవతి రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, డివిజన్ ప్రధాన కార్యదర్శి జ్ఞాని ఈశ్వర్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రావు, ట్రెజరర్ బాలకృష్ణ, యువ మోర్చా ఉపాధ్యక్షులు లక్ష్మణ్, సతీష్, నిజాంపేట్ సీనియర్ నాయకులు రచ్చ చక్రధర్, మురళీకృష్ణ, జానీ, పద్మ ప్రసాద్, బిజెపి నాయకులు భూత్ అధ్యక్షులు బూత్ కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.




# సింగరేణి ఆధ్వర్యంలో..తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

### సింగరేణి గ్రౌండ్‌లో అంగరంగ వైభవంగా ఉత్సవాలు



**ఇల్లందు,జూన్2(నినాదం న్యూస్):**సింగరేణి కాలరీస్ ఇల్లందు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా జిఎం కార్యాలయం లో జిఎం జాన్ ఆనంద్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు.అనంతరం పట్టణంలోని స్థానిక జగదాంబ సెంటర్ లోని తెలుగు తల్లి విగ్రహానికి పూల మాలలు వేసి తెలంగాణ పరుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కోయ సంప్రదాయ నృత్యకారులతో జగదాంబ సెంటర్ నుంచి జెకే సింగరేణి గ్రౌండ్ వరకు జిఎం కలిసి అదిరిపోయే స్టెప్పులేసి అందరినీ ఉత్సాహ పరిచారు. అదేవిధంగా వేడుకలు జరిగే ప్రాంతం లో రాష్ట్ర సాధనకు కృషిచేసిన అమరవీరులకు నివాళు లర్పించారు. కాగా సాయంత్రం ప్రారంభమైన ఉత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. సింగరేణి ఉద్యోగులకు,ఇల్లందు పట్టణ పరిసర ప్రాంత ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఏర్పాటు చేసిన వివిధ రకాల స్టాల్స్ ను సందర్శించి కల్చరల్ ఈవెంట్స్ లో విజయం సాధించిన విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ వేడుకలకు సింగరేణి ఉద్యోగులు,ప్రజలు పాల్గొన్నారు.



### కాగజ్ నగర్‌లో ఘనంగా

# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**కాగజ్ నగర్ జూన్ 2 (నినాదం న్యూస్):** కాగజ్ నగర్ లో ఆదివారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు వివిధ పార్టీల నాయకులు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని సర్ సిల్క్ ఏరియాలోని ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు పట్టణంలోని బస్టాండ్ ఏరియాలో నిత్య అన్నదాన కేంద్రం సమీపంలో జడ్పీ మాజీ చైర్మన్ గణపతి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాసం శ్రీనివాస్ గాంధీ చౌక్ ఏరియాలో బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకుడు శ్యామ్ రావు జాతీయ జెండాల ను ఆవిష్కరించారు .కాగజ్నగర్ ఆర్టీవో కార్యాలయంలో ఆర్డిఓ సురేష్ రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్ కిరణ్ కుమార్ డి.ఎస్.పి కార్యాలయంలో డి.ఎస్.పి కరుణాకర్ కాగజ్ నగర్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఎస్ హెచ్ ఓ శంకరయ్య ఎక్సైజ్ కార్యాలయంలో సిఐ రవి జాతీయ జెండాలను ఆవిష్కరించారు .విశ్రాంత ఉద్యోగుల సంఘం తెలంగాణ సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో జాతీయ జెండాల ఎగరవేసి తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు .ఆ సంఘం ప్రతినిధులు మార్త సత్యనారాయణ ,జయదేవ్ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. 2014, జూన్ 2న, అధికారికంగా ఏర్పడిందన తెలంగాణ రాష్ట్రం నేటితో పదేళ్లు పూర్తి చేసుకుందన్నారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి లో అందరి పాత్ర ఉందన్నారు




# మైనార్టీ గురుకులంలో ఒకేషనల్ కోర్సులు ప్రారంభం

**కాగజ్ నగర్ జులై 2 (నినాదం న్యూస్):** జిల్లాలోని కాగజ్ నగర్ కేంద్రంలో గల బాలుర 2 మైనార్టీ గురుకులంలో ప్రస్తుత విద్యా సంవత్సరం నుండి రెండు ఒకేషనల్ కోర్సులు (ఎమ్.ఎల్.టీ., సి.జి.ఎ) ప్రారంభిస్తున్నట్లు మైనారిటీ సంక్షేమ శాఖ జిల్లా అధికారిని రమాదేవి, ఆర్.ఎల్.సి. గుల్బం శ్రీధర్ లు ఒక ఉమ్మడి ప్రకటనలో పేర్కొన్నారు. మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ కోర్సులో మైనారిటీలకు 23 సీట్లు, ఇతరులకు ఏడు సీట్లు కేటాయించనున్నట్లు, కంప్యూటర్ గ్రాఫిక్స్ యానిమేషన్ కోర్సులో 30 సీట్లు మైనారిటీలకు, ఇతరులకు 10 సీట్లు కేటాయించనున్నట్లు పేర్కొన్నారు. కోర్సులలో చేరే వారికి ఉచిత వసతి సౌకర్యం కల్పించనున్నట్లు, ఆసక్తిగల పదవ తరగతి పాసైన విద్యార్థులు కళాశాలలో ప్రిన్సిపల్ జబ్బార్(9441048858) ను సంప్రదించాలని, డిమాండ్ ఎక్కువగా ఉన్న కోర్సులు కావడం తో పాటు, కోర్సులు పూర్తయిన వెంటనే ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

### చిరుజల్లులతో తొలకరించిన

# పట్టణ పరిసర ప్రాంతాలు



**మంచిర్యాల టౌన్ జూన్ 02 (నినాదం న్యూస్ ):** మంచిర్యాల పట్టణ ప్రాంతంలో భానుడి భగభగ లతో ప్రజలు అల్లాడిపోతున్న సమయంలో సమయం 3 మూడు గంటల ప్రాంతంలో విపరీతమైన గాలితో చిరుజల్లులు దాదాపుగా గంటన్నర వర్షం మంచిర్యాల పట్టణ పరిసర ప్రాంతాలైన వేంపల్లి,ఐబి చౌరస్తా, బెల్లంపల్లి చౌరస్తా, ఓవర్ బ్రిడ్జి పరిసర ప్రాంతం, వర్షపాతం కురవడం జరిగింది. అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న సమయంలో చిరుజల్లులు కురవడంతో ఉష్ణోగ్రతలు కొద్దిగా తగ్గే అవకాశం ఉంది. ఇప్పటికే మంచిర్యాల జిల్లా ప్రాంతంలో ఇంతకు ముందు నమోదైన అత్యధిక ఉష్ణోగ్రతలు భరించలేక సామాన్య ప్రజలు వడదెబ్బతో మృతి చెందిన దాఖలాలు ఉన్నాయి. ఇలాగే చిరుజల్లులు కురుస్తు ఉంటే ఉష్ణోగ్రతలు తగ్గితే ఉష్ణోగ్రతలు తగ్గి వడదెబ్బల నుండి ప్రజలు ఉపశమనం పొందే అవకాశం ఎక్కువగా ఉంటుంది.

### బిఆర్ఎస్ నాయకుడిపై

# దాడి హేయమైన చర్య



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 2 (నినాదం న్యూస్):** మంచిర్యాల బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు గడప రాకేష్ పై జరిగిన దాడిని మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు తీవ్రంగా ఖండించారు. ఆదివారం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బిఆర్ఎస్ నాయకుడిని పరామర్శించి ఆయనకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతు తమ నాయకునిపై జరిగిన దాడి ఒక పథకం ప్రకారమే జరిగిందని,ప్రస్తుత ఎమ్మెల్యే సూచనల మేరకే పథకం ప్రకారం ఉదయం 5గంటల సమయంలో దుండగులు కాపు కాసి మరీ దాడి చేసారని ఆయన ఆరోపించారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో బిఆర్ఎస్ పార్టీలో రాకేష్ ఎంతో యాక్టీవ్ గా పనిచేస్తున్నాడని అతని సంగతి చూస్తానని అన్న సందర్భాలు ఉన్నాయని ఆయన అన్నారు. ఇలాంటి ఆటవిక చర్యలకు పాల్పడుతున్న వారి పట్ల జిల్లా పోలీసు యంత్రాంగం కఠినంగా వ్యవహరించాలని ఆయన డిమాండ్ చేశారు. మంచిర్యాలలో కాంగ్రెస్ పార్టీ నాయకుల దౌర్జన్యాలు అదుపు లేకుండా పోతున్నాయని ఆయన అన్నారు.

# ఉచిత అంబలి పంపిణీ



**బెల్లంపల్లి జూన్ 2 (నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని పాత బస్టాండ్ ఏరియాలో స్థానిక వ్యాపారవేత్త దత్తాత్రేయ ట్రేడర్స్ యజమాని కొడిప్యాక శ్రీనివాస్ ఉచితంగా అంబలి పంపిణీ చేపట్టారు.వేసవికాలం దృష్ట్యా ప్రజల దాహార్తిని తీర్చడానికే ఈ ఉచిత అంబలి పంపిణీ చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు.గత వారం రోజుల నుండి ఎండలు విపరీతంగా ఉండటం వలన ప్రజలు ఎన్ని నీళ్లు తాగినా దప్పిక తీరకపోతుండం గమనించి,ప్రతిరోజు వివిధ పనుల నిమిత్తం బజారుకు వచ్చి వెళ్లే ప్రజల దాహార్తిని గుర్తించి ఈ అంబలి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ప్రజల దాహార్తి తీర్చేందుకు ఉచితంగా అంబలి పంపిణీ చేస్తున్నందుకు స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు.పలువురు స్థానిక వ్యాపారస్తులు పాల్గొన్నారు.

### ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.

#### -జెండా ఆవిష్కరించిన సిఐ మాధవి లత



**జమ్మికుంట, జూన్ 2 (నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జమ్మికుంట ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ లో జెండా ఆవిష్కరించి ఘన నివాళులు అర్పించిన సీఐ మాధవి లత. దశాబ్ది ఉత్సవాల సందర్భంగా పట్టణంలోని ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ లో సిఐ మాధవి లత ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంతోమంది విద్యార్థుల ఉద్యమకారుల బలిదానంపై రాష్ట్రాన్ని సాధించుకున్నామని అలాంటి రాష్ట్రంలో మనం ప్రశాంతంగా జీవిస్తూ పదిమందికి ఆదర్శంగా నిలవాలని ఆమె అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జమ్మికుంట సర్కిల్ పరిధిలో ఎలాంటి నిషేధిత మాదక ద్రవ్యాలను విక్రయించ కూడదని అలా ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలను నిర్వహిస్తే తమకు సమాచారం అందించాలని తమ సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ఐలయ్య, భాస్కర్, మహేష్, పద్మావతి, శైలజ, రేణుక, మౌనిక, సంపత్ రావు సిబ్బంది పాల్గొన్నారు.

### కాగజ్ నగర్ పట్టణంలో చోరీ



**కాగజ్ నగర్ జూన్ 2 (నినాదం న్యూస్):** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణం లోని కాపువాడ శనివారం రాత్రి కాపు వాడ నివాసి ఇటుక బట్టీల వ్యాపారి సర్దార్ ఆలీ ఇంటికి తాళం వేసి ఉండగా గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు ఇంట్లోని బీరువాలను ధ్వంసం చేసి చోరీ దాదాపు మూడు తులాలు బంగారం 25 తులాల వెండి ఆభరణాలను అపహరించినట్లు బాధితులు తెలిపారు .కాగజ్ నగర్ టౌన్ ఎస్సై మహేందర్ ఘటన స్థలాన్ని సందర్శించి విచారణ చేపట్టారు .బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు .

### పలు రైళ్లు రద్దు

**కాగజ్ నగర్ జూన్ 2 (నినాదం న్యూస్):** సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పునరుద్ధరణ పనుల వల్ల కాజీపేట మీదుగా రాకపోకలు సాగించే పలు రైళ్లను నేటి నుంచి రద్దు చేసినట్లు రైల్వే అధికారులు తెలిపారు. సికింద్రాబాద్-గుంటూరు-సికింద్రాబాద్ మధ్య నడిచే గోల్కొండ, సికింద్రాబాద్-సిర్పూర్ కాగజ్నగర్%-%సికింద్రాబాద్ మధ్య నడిచే భాగ్యనగర్, సికింద్రాబాద్-విజయవాడ-సికింద్రాబాద్ మధ్య నడిచే శాతవాహన ఎక్స్ప్రెస్ రైళ్లను ఈనెల 2,5,6,8,9 తేదీల్లో రద్దు చేసినట్లు తెలిపారు.

### చెట్లను తొలగించిన బిఆర్ఎస్ నాయకులు

**బెల్లంపల్లి జూన్ 2 (నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని 2వ వార్డులో అంగన్వాడీ కేంద్రం వద్ద ఆదివారం పెద్ద ఎత్తున వీచిన వడగాలుల వలన చెట్లు విరిగిపడ్డాయి.అంగన్వాడి సెంటర్ టీచర్ బి ఆర్ ఎస్ పార్టీ రెండో వార్డు యూత్ ఇంచార్జి సబ్బని అరుణ్ కుమార్ కు ఫోన్ చేసి సమాచారం అందించడంతో వెంటనే అంగన్వాడీ కేంద్రం వద్దకు వెళ్లి అక్కడ విరిగిపడి ఉన్న చెట్టును తన స్నేహితులతో కలిసి ఆ చెట్టును తొలగించి దారిని పునరుద్ధరించారు.

# జిల్లా సమగ్ర అభివృద్దే ప్రధాన లక్ష్యం..

-సర్వతోముఖాభివృద్ధికి ప్రత్యేక కృషి

-ప్రజల జీవన ప్రమాణాలు మరింత మెరుగుపరుస్తాం.ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్య సేవలు

-సాధారణ ప్రసవాలు పెరిగేలా ప్రత్యేక ప్రణాళిక..

-రైతులు అధిక దిగుబడులు సాధించేలా ప్రోత్సాహం

-అందుబాటులో సరిపడా విత్తనాలు కలెక్టరేట్లో ఘనంగా వేడుకలు

-తెలంగాణ ఆవిర్భావ దినోత్సవంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, జూన్ 2(నినాదం న్యూస్):** కరీంనగర్ జిల్లా సమగ్ర అభివృద్దే లక్ష్యంగా అందరి సహకారంతో ప్రత్యేకంగా కృషి చేస్తున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు మరింత మెరుగుపరచడమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలను జిల్లాలో పకడ్బందీగా అమలు చేస్తున్నామని తెలిపారు. జిల్లా సర్వతో ముఖాభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఆదివారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం కలెక్టరేట్ ఆడిటోరియంలో జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రసంగించారు. తెలంగాణ సాధించిన ఘనతను నలదిక్కులా చాటేలా, ప్రత్యేక రాష్ట్రం ద్వారా ప్రజల జీవితంలో వచ్చిన మార్పు తెలియజేసేలా ఘనంగా రాష్ట్ర దశాబ్ది వేడుకలను జరుపుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. రాష్ట్ర సాధన కోసం ప్రాణ త్యాగం చేసిన అమరులకు నివాళులర్పిస్తున్నానని పేర్కొన్నారు. ఎందరో మహానుభావుల ప్రాణ త్యాగాల ఫలితంగా దశాబ్దాల కల నెరవేరిందని తెలిపారు.ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ ప్రభుత్వ పాఠశాలలను సమగ్రంగా తీర్చిదిద్దుతున్నామని వెల్లడించారు. అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. తాగునీటి, విద్యుత్ సరఫరా, టాయిలెట్స్ నిర్మాణం, తదితర పనులు చేపట్టామని పేర్కొన్నారు. పాఠశాలల పునః ప్రారంభం లోపే పనులన్నింటినీ పూర్తిచేసి సర్వంగ సుందరంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. జూన్ 3 నుంచి ప్రారంభం కానున్న బడిబాట కార్యక్రమం ద్వారా బడీడు పిల్లలందరినీ పాఠశాలల్లో చేర్పించేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించామని వెల్లడించారు. విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలు చేర్పించేందుకు, నూటికి నూరు శాతం హాజరు పెంచడానికి ప్రజలంతా భాగస్వాములు కావాలని కోరారు. ఈ విద్యా సంవత్సరంలో పదవ తరగతి పరీక్షల్లో కరీంనగర్ జిల్లా రాష్ట్రంలోనే ఏడవ స్థానంలో నిలిచిందని, 96.65 ఉత్తీర్ణత శాతం ఫలితాలు సాధించామని తెలిపారు. గత సంవత్సరంతో పోలిస్తే జిల్లాలో 1.65 శాతం ఉత్తీర్ణత పెరిగిందని వివరించారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఫలితాల్లో ఐదవ స్థానం, సెకండ్ ఇయర్ ఫలితాల్లో నాలుగో స్థానం సాధించామని పేర్కొన్నారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ హాస్టల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఉచిత భోజన వసతి కల్పిస్తున్నామని వివరించారు. వివిధ రకాల పోటీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు స్టడీ సెంటర్ల ద్వారా ప్రత్యేక నిపుణులతో శిక్షణ ఇప్పిస్తున్నామని తెలిపారు. ప్రైవేట్ ఆస్పత్రులకు దీటుగా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వ ఆసుపత్రులను తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ కింద వైద్య సదుపాయాన్ని రూ .10 లక్షల వరకు ప్రభుత్వం పెంచిందని చెప్పారు. మే 31 నాటికి జిల్లాలో 5909 మంది చికిత్స పొందగా 9,258 వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వ ఖర్చులతో నెట్వర్క్ ఆస్పత్రుల్లో చికిత్స చేయించామని వివరించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రజలకు అత్యుత్తమ సేవలు అందేలా నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. సాధారణ ప్రసవాలు పెరిగేలా ప్రత్యేక దృష్టి సారించామని వివరించారు. ఈ సంవత్సరానికి గానూ ప్రభుత్వాసుపత్రుల్లో 8910 ప్రసవాలు జరిగాయని తెలిపారు. జిల్లాలో శిశు, మాతృ మరణాల నిష్పత్తి గణనీయంగా తగ్గిందని వివరించారు.. జిల్లాలో అంగన్వాడీలను మరింత బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. 777 అంగన్వాడీ కేంద్రాల్లో ఆరు సంవత్సరాల లోపు 57,075 మంది చిన్నారులు, 4211 మంది గర్భిణీలు, 4812 మంది బాలింతలకు పోషకాహారం అందిస్తున్నామని తెలిపారు. అలాగే 31, 507 మంది పిల్లలకు ప్రీస్కూల్ ఎడ్యుకేషన్ అందిస్తున్నామని వివరించారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి రైతులు ఆర్థిక అభివృద్ధి చెందేలా నిరంతరం శ్రమిస్తున్నామని వివరించారు. ప్రతి పంట కాలానికి ఎకరానికి 5000 చొప్పున సర్కారు పెట్టుబడి సాయం అందిస్తున్నదని, జిల్లాలో ఈ యాసంగి సీజన్లో 2.03,096 మంది రైతులకు 182 కోట్ల 12 లక్షల ఐదువేలను పంట పెట్టుబడి సహాయంగా అందించామని వివరించారు. జిల్లాలో రైతులకు సరిపడా విత్తనాలు సరఫరా చేస్తున్నామని, నకిలీ విత్తనాలను అరికట్టేందుకు జిల్లా వ్యాప్తంగా టాస్క్ ఫోర్స్ బృందాలతో నిరంతరం తనిఖీలు చేయిస్తున్నామని పేర్కొన్నారు. రైతులు అధిక దిగుబడులు సాధించేలా అత్యాధునిక పద్ధతులపై ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తున్నామని వివరించారు.పౌరసరఫరాల శాఖ ద్వారా జిల్లాలో 2023-24సంవత్సరానికి సంబంధించి వానకాలం, యాసంగి సీజన్లో 4 లక్షల 86వేల 603 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 45 వేల మంది రైతుల నుంచి కొనుగోలు చేశామని తెలిపారు. ఇందుకు గానూ రూ. 1071 కోట్లను రైతులకు ఆన్ లైన్ ద్వారా నేరుగా చెల్లించామని పేర్కొన్నారు.కరీంనగర్ జిల్లాలో ప్రతి పట్టణం, గ్రామం పచ్చదనంతో ఉండే లక్ష్యంతో 2023-24 సంవత్సరానికి గానూ 43.18 లక్షల మొక్కలు నాటామని వివరించారు. జీవితంలో ఏ ఆధారం లేని వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, చేనేత, బీడి కార్మికులు, బోదకాలు, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులతో పాటు మొత్తం 1,39,061 మంది లబ్దిదారులకు ప్రతి నెలా రూ .29 కోట్ల 35 లక్షల విలువైన నగదును పింఛన్ల కింద క్రమం తప్పకుండా అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 22.16 లక్షల పనిదినాల లక్ష్యానికి గానూ 28.65 లక్షల పనిదినాలను కల్పించామని తెలిపారు. ఇందుకు గానూ 59 కోట్ల79 లక్షలను ఖర్చు చేశామని వివరించారు. జిల్లాలో అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలను అందరి సహకారంతో ప్రశాంతంగా పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నానని చెప్పారు. మహిళల కోలాట నృత్య ప్రదర్శన, సాంస్కృతిక కళాకారుల పాటలు ఆకట్టుకున్నాయి. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్, ఆర్డిఓ కే మహేశ్వర్, మేయర్ వై సునీల్ రావు, మున్సిపల్ కమిషనర్ బీ శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పారమిత విద్యాసంస్థ లలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### -పతాక ఆవిష్కరణ చేసిన చైర్మన్ డాఇ.ప్రసాదరావు




**కరీంనగర్, జూన్ 2 (నినాదం న్యూస్):** స్థానిక నగరంలోని పారమిత విద్యాసంస్థలలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకలలో భాగంగా అన్ని పారమిత పాఠశాలలో పతాక ఆవిష్కరణ చేశారు. ఉపాధ్యాయులు తెలంగాణ గొప్పతనాన్ని చాటే పాటలను పాడి తెలంగాణ చరిత్ర గొప్పతనాన్ని తెలియజేసే సందేశాలను ఇచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డాఇ.ప్రసాదరావు తెలంగాణ ప్రజలందరికీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ అనుకర్ రావు, రశ్మిత, ప్రసూన, వినోద్ రావు, వియు.యం, ప్రసాద్, టి.యస్వి. రమణ, హన్మంత రావు, ప్రధానోపాధ్యాయులు, సమన్వయకర్తలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి మున్సిపాలిటీ లో ఘనంగా తెలంగాణ ఆవిరావ వేడుకలు



**కరీంనగర్, జూన్ 2(నినాదం న్యూస్ ):** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కొత్తపల్లి మున్సిపాలిటీ ఆఫీసులో జాతీయ జెండా పతాక ఆవిష్కరణ చేసిన కొత్తపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ .రుద్ర రాజు మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమం లో తెలంగాణ కొరకు పోరాడిన, చేసిన త్యాగలను గుర్తు చేసుకొన్నారు.ఈ కార్యక్రమం లో కమిషనర్ ,రమేష్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ నెంబర్లు , మున్సిపల్ సిబ్బంది , వివిధ రాజకీయాల నాయకులు, కుల సంఘాల నాయకులు , పట్టణ ప్రముఖులు , మాజీ వార్డ్ సభ్యులు, మాజీ ప్రజప్రతినిధులు, మెప్మా సిబ్బంది, అంగన్వాడీ టీచర్స్,,తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి మద్దతుతోనే తెలంగాణ సిద్ధించింది



**కరీంనగర్, జూన్ 2(నినాదం న్యూస్ ):** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం దశాబ్దాల పాటు కొనసాగిన పోరాటంలో ఎంతోమంది ఆత్మ బలిదానం చేసుకున్నారని, దశాబ్దాల పాటు దేశాన్ని ఏలిన కాంగ్రెస్ రాష్ట్ర ఏర్పాటు విషయంలో నాన్చుడు ధోరణి అవలంబించిందని, దాదాపు 1200 మంది బలిదానం అయితే తప్ప రాష్ట్ర ఏర్పాటుకు కాంగ్రెస్ ముందడుగు వేయలేదని , రాష్ట్రం జరిగిన బలిదానాల పాపం కాంగ్రెస్ దేనని, బిజెపి మద్దతుతోనే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్ లోని పార్టీ కార్యాలయంలో తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు జరిగాయి. వేడుకలను పురస్కరించుకొని జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి , బిజెపి శ్రేణులతో కలిసి జాతీయ పతాకాన్ని ఎగురవేసిన అనంతరం తెలంగాణ అమరవీరులకు ఘన నివాళులు అర్పించి, ప్రజలందరికీ తెలంగాణ అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్రం అమరవీరుల త్యాగాల మీద ఏర్పడిందన్నారు. తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన వారిని మరువలేమన్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ వల్లే తెలంగాణ వచ్చిందనే కాంగ్రెస్ వాదుల తీరుపై ఆయన మండిపడ్డారు. సోనియా గాంధీ ఏ హోదాలో తెలంగాణ ఇచ్చింది. దేశ ప్రధాని, లోక్ సభ ఆమోదంతో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయితే,సోనియా గాంధీ ఎలా ఇచ్చినట్టువుతుందని ప్రశ్నించారు. నాడు దేశంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం ఇచ్చే అవకాశం ఉన్న కూడా దాటవేత ధోరణి ని అవలంబించిందని, తెలంగాణ రాష్ట్రం ఇవ్వ కుండా అడ్డుకొని 1200 మంది ఆత్మహత్యలు చేసుకోవడానికి ప్రధాన కారణమైందన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 1200 మంది ప్రాణాలు పోయేదాక చూసిన సోనియా దేవత ఎట్లా అవుతుందో సమాధానం చెప్పాలన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం , నేటి కాంగ్రెస్ ప్రభుత్వానికి పెద్ద తేడా ఏమీ లేదని , తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షలు, ఆశ యాలు నెరవేర్చడం బిజెపితోనే సాధ్యమన్నారు. బిజెపి రాష్ట్ర , జిల్లా నాయకులు బాస సత్యానారాయణ రావు, మేకల ప్రభాకర్ యాదవ్ , తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం

## -ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం



**మిర్యాలగూడ, జూన్ 2(నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ రాష్ట్ర సాధనకై అమరులైన వీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో అమరులైన అమరవీరుల స్థూపం సాక్షిగా మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని ప్రతీ ప్రభుత్వ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని స్వీపర్స్ కి ప్రతీ నెలా తనకు ప్రభుత్వం నుండి వచ్చే జీతం నుండి వారికి కొంత మొత్తాన్ని అందజేస్తానన్నారు. అలాగే అతి త్వరలో మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న గ్రామాలు, తండాలు పర్యటించి, గ్రామస్తులు, అధికారులతో పాటు సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి గత 10 ఏళ్లలో జరిగిన అభివృద్ధి ఏమిటనే విషయంలో సమాచారం సేకరించి , గ్రామస్థులతో మాట్లాడి వారి ప్రస్తుత సమస్యల గురించి తెలుసుకొని పరిష్కారం చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. అదే విధంగా మిర్యాలగూడ పట్టణంలోని ప్రతీ వార్డులో సాయంత్రం పర్యటించి వారి సమస్యలు తెలుసుకోవడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమ పూర్తి ప్రణాళిక అతి త్వరలోనే ప్రకటిస్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమ కారులను, అమరులైన అమరవీరులను చరిత్ర ఎప్పటికీ మరిచిపోకూడదని అందరి త్యాగ ఫలితమే మన ఈ తెలంగాణ రాష్ట్రం అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏ ఒక్కరి కష్టమో, పోరాటం కాదని కవులు, కళాకారులు, విద్యార్థులు, విద్యావంతులు, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు సకలజనుల కలిసి పోరాడి సాధించుకున్నదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీకి ప్రతిఒక్కరు కృతజ్ఞతలు తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## దశాబ్ది ఉత్సవాలకు తరలివెళ్లిన హుజురాబాద్ ఉద్యమకారులు.



**జమ్మికుంట, జూన్ 2 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేళ్లు నిండిన సందర్భంగా ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆహ్వానం మేరకు హుజురాబాద్ ప్రాంతానికి చెందిన ఉద్యమకారులు ఆదివారం రోజున అధిక సంఖ్యలో హైదరాబాద్ కు తరలివెళ్లారు. తమ త్యాగాల పునాదుల మీద అధికారంలోకి వచ్చిన గత ప్రభుత్వం ఉద్యమకారులను పట్టించుకోక నిర్లక్ష్యం చేసిందని వారు ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించడం హర్షణీయమని, ఇదే వైఖరిని ప్రభుత్వం కొనసాగిస్తుందని, ఉద్యమకారుల సలహాలు, సూచనలు తీసుకుని తెలంగాణ పునర్నిర్మాణం చేస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల జేఏసీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంఛార్జీ ముక్కెర రాజు, పల్లెల ఈశ్వర్ రెడ్డి, వేల్పుల రత్నం, పాక సతీష్, అరికిల్ల స్రవంతి, శివదయాల్, ప్రభాకర్, ఎక్కటి సంజీవరెడ్డి, కాసు ఐలయ్య, జ్యోతిరాణి, వస్త్రాదుల సదానందం,సిరంశెట్టి శ్రీనివాస్, మట్టెల తిరుపతి, తునికి సమ్మయ్య, సంపత్, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జెండాను ఆవిష్కరించిన జడ్పీ చైర్ పర్సన్ గుజ్జ దీపిక



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూన్ 2 (నినాదం న్యూస్) :** సూర్యాపేట పట్ట ణంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో తెలం గాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో భాగంగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గుజ్జ దీపిక యుగంధర్ రావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి సభ్యులు దావుల వీర ప్రసాద్, జీడి బిక్షం, ఎంపీపీ రవీందర్ రెడ్డి, సీఈవో అప్పారావు డిప్యూటీ శిరీష ఇతరులు పాల్గొన్నారు.

## బానిసత్వం పై పోరాటమే పిఓడబ్ల్యు లక్ష్యం



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూన్ 2 ( నినాదం న్యూస్) :** బానిసత్వం పై పోరాటమే ప్రగతిశీల మహిళా సంఘం లక్ష్యమని మాస్ లైన్ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ కే. రమా అన్నారు. ఆదివారం పట్టణంలో నిర్వహిస్తున్న శిక్షణ తరగతులలో భాగంగా పిఓడబ్ల్యు జెండాను రాష్ట్ర అధ్యక్షురాలు డి. స్వరూప తో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. సమాజంలో స్త్రీలపై జరుగుతున్న అత్యాచారాలు అవమానాలు వేధింపులపై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు చంద్ర, అరుణ, శిరోమణి ,జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, నాయకులు ఝాన్సీ, గోదావరి, కల్పన ఇతరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**వెల్గటూర్,జూన్02(నినాదం న్యూస్):** మండలంలో తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు ఘనంగా జరిగాయి.దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని మండల కేంద్రంలో ఎంపీడీవో,తాసిల్దార్,తదితర కార్యాలయాల్లో జాతీయ జెండా ఆవిష్కరణ చేసి దశాబ్ది ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ఆయా కార్యాలయంలో ఎంపీడీవో రవీందర్,తాసిల్దార్ శేఖర్,పంచాయతీ కార్యాలయంలో ఆయా ప్రత్యేక అధికారులు జెండా ఆవిష్కరణ చేసి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అమరుల త్యాగాలను,ఉద్యమ కారులను స్మరించుకున్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



**వెల్గటూర్, జూన్ 02(నినాదం న్యూస్) :** బీమండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2003 -04 విద్యా సంవత్సరానికి చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు.దాదాపు 20 సంవత్సరాల తర్వాత కలిసిన మిత్రులు నాటి స్మృతులను నెమరు వేసుకుంటూ రోజంతా ఉల్లాసంగా గడిపారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ ఆనాటి ఉపాధ్యాయులను,సిబ్బందిని ఘనంగా సత్కరించారు.కాలగమనంలో వేర్వేరు చోట్ల స్థిరపడ్డ స్నేహితులు కూడా పూర్వ విద్యార్థుల సమ్మేళనంతో ఒక చోటికి చేరి వారి అనుభవాలను,నాటి అల్లరి చేష్టలను గుర్తు చేసుకున్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



**చింతపల్లి, జూన్ 2(నినాదం న్యూస్)** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ విజయ కుమార్ ఆదివారం మూడు రంగుల జెండాను ఎగురవేశారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## వాకర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**కరీంనగర్, జూన్ 2(నినాదం న్యూస్ ):** స్థానిక నగరంలోని అంబేద్కర్ స్టేడియంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకలలో భాగంగా డివిజన్ పతాక ఆవిష్కరణ చేశారు. డిస్ట్రిక్ట్ వాకర్ అసోసియేషన్ అధ్యక్షులు కన్నం శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ,తెలంగాణ గొప్పతనాన్ని, తెలంగాణ చరిత్ర గొప్పతనాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులకు సన్మానం చేశారు. మొదటగా ఉద్యమకారుడు వొళ్ళల శ్రీనివాస్ గౌడ్ ని ఘనంగా సన్మానించారు. వివిధ వాకర్ సభ్యులను చాడ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో సన్మానం చేశారు.ఈ కార్యక్రమం లో పోలీస్ సత్తన్న, ఆడెపు కమలాకర్, శ్రీధర్ రెడ్డి, తోడుపునూరి శ్రీనివాస్, సుమన్, పెద్ది శ్రీనివాస్, రాజేందర్ రావు, సూరం రవీందర్, వేల్పుల వెంకటేష్, ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 2 (నినాదం న్యూస్):**
తెలంగాణ రాష్ట్ర 10వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని ఆదివారం మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ జక్కుల శ్వేత జాతీయ జెండా ఆవిష్కరించి పట్టణ నియోజకవర్గ ప్రజలకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.అదేవిధంగా బెల్లంపల్లి జూనియర్ సివిల్ కోర్టు ఆవరణలో న్యాయమూర్తి ముఖేష్,బెల్లంపల్లి ఆర్ డి ఓ కార్యాలయం ఆవరణలో ఆర్ డి ఓ హరికృష్ణ,ఏసిపి కార్యాలయంలో ఏసిపి ఎ రవికుమార్,మండల తాహసిల్దార్ కార్యాలయం ఆవరణలో తాహసిల్దార్ కెవై ప్రసాద్,రూరల్ సిఐ కార్యాలయంలో సిఐ అఫ్జలుద్దీన్,తాండూర్ సిఐ కార్యాలయంలో సిఐ కుమారస్వామి,మందమర్రి సిఐ కార్యాలయంలో సిఐ శశిధర్ రెడ్డి,బెల్లంపల్లి వ్యవసాయ శాఖ కార్యాలయం ఆవరణలో ఎడి సురేఖ, కాసిపేటలో వ్యవసాయ శాఖ అధికారి వందన, సిడిపిఓ కార్యాలయంలో సిడిపిఓ ఉమాదేవి,శాంతిఖని గని ఆవరణలోగని మేనేజర్ సంజయ్ కుమార్ సిన్హా,కాసిపేటలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు రత్నం ప్రదీప్,తాండూర్ మండల అధ్యక్షులు మమ్మద్ ఈసా





లు జాతీయ జెండా ఆవిష్కరించి తోటి ఉద్యోగులకు, నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఎస్ఐ లు డి రమేష్,నరేష్,ప్రవీణ్ కుమార్,కిరణ్ కుమార్,గంగారాం,పలువురు కౌన్సిలర్లు,కోఆప్షన్ సభ్యులు,గని ఇంజనీర్ బసవరాజు,సీనియర్ అండర్ మేనేజర్ లు నాగవర్ధన్,పూర్ణ చందర్,ఏఐటియూసి అసిస్టెంట్ ఫిట్ కార్యదర్శి మంతెన రమేష్ యూనియన్ నాయకులు

# మంచిర్యాలలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 2 (నినాదం న్యూస్):**
తెలంగాణ రాష్ట్ర 10వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంచిర్యాల జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద,స్థూప నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం అమరులకు ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమ కారులు బిజెపి నాయకులు తులా మధుసూదన్ రావు,శ్రీమన్నారాయణ లు మాట్లాడుతు ఎన్నో అభ్యంతరాలు,అవాంతరాలను ఎదుర్కొని,ఆర్థిక ఇబ్బందులతో అమరవీరుల స్మారకార్థం స్తూపం నిర్మాణాన్ని చేపట్టామని అన్నారు.ఈ స్థూపం నిర్మాణానికి ప్రత్యేకత ఉన్నదని నిర్మాణ సమయంలో స్తూపం అడుగున రాష్ట్రంలోని గొప్ప గొప్ప త్యాగ ధనుల నడయాడిన ప్రాంతం నుండి మట్టి సేకరించి ఈ స్థూప నిర్మాణం చేశామని అన్నారు. ఎందరో ఉద్యమకారుల బలిదానాలు,పోరాటాలు, నిర్బంధాలు, ఉద్యమాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని అన్నారు.రాష్ట్ర సాధన ఏ ఒక్కరి దయతో,భిక్షతో వచ్చిన తెలంగాణ కాదని పోరాడి తెచ్చుకున్న తెలంగాణ అని అన్నారు.పోరాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం అమరుల ఆశయాలకు ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ అభివృద్ధి



చెందుతుందని అనుకున్నామని కాని గత దశాబ్ద కాలంగా తెలంగాణలో ఎన్నో చేదు అనుభవాలు మిగిలాయని అన్నారు.గత 10సంవత్సరాల్లో అన్ని వ్యవస్థలు విధ్వంసం అయ్యాయని ఏ ఒక్క వర్గం కూడా సంతోషంగా లేదని ఉద్యమ ఆకాంక్షలకు అనుకూలంగా తెలంగాణ పాలన కొనసాగలేదని,కోరి తెచ్చుకున్న తెలంగాణలో అన్యాయమే జరిగిందని అన్నారు.10సంవత్సరాల తర్వాత వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా ఉద్యమకారుల ఆకాంక్ష నెరవేరే విధంగా పాలన కొనసాగించాలని,అదేవిధంగా అమరుల త్యాగాలను గుర్తించాలని సూచించారు. అధోగతి పాలైన తెలంగాణను అభివృద్ధి పదం వైపు నడిపించాలని,ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తు, రైతాంగానికి అండగా నిలబడాలని, అంతేకాకుండా అవినీతి భూకబ్జాలు లేని ప్రజాస్వామిక తెలంగాణను నిర్మించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు గూడ రవీందర్,పడాల శ్రీనివాస్,కర్రె లచ్చన్న,డాక్టర్ రఘునందన్,సురేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**జమ్మికుంట, జూన్ 2 (నినాదం న్యూస్) :**
హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గం ఇంచార్జ్ వోడితల ప్రణవ్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కొల్లూరి కిరణ్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించి రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కిరణ్ మాట్లాడుతూ ప్రణవ్ ఆదేశాల మేరకు పార్టీ కార్యాలయంలో రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలను నిర్వహించడం జరిగిందని ఆయన అన్నారు. తెలంగాణను ఇచ్చిన సోనియాగాంధీని ఈ సందర్భంగా వారు గుర్తు చేసుకున్నారు. తెలంగాణ సాధన కోసం ఎంతో మంది విద్యార్థులు ఉద్యమ నాయకులు అమరులైనారని తెలంగాణ రాష్ట్ర అవశ్యకత తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ వెంటనే తెలంగాణ ప్రజల కోరికను మన్నించి రాష్ట్రాన్ని ఇచ్చిందని ఆయన అన్నారు.



తెలంగాణ రాష్ట్రాన్ని 10 సంవత్సరాల పాటు టిఆర్ఎస్ నాయకులు కుటుంబ పాలన సాగించాలని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజా సంక్షేమ కొరకు ప్రజలు మెచ్చే విధంగా ప్రజా పాలన కొనసాగిస్తున్నారని ఆయన అన్నారు. రాబోయే రోజుల్లో రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని మనమందరం కూడా కాంగ్రెస్ పార్టీకి అండగా నిలబడి ప్రణవ్ ఆదేశాల మేరకు ముందుకు వెళ్తామని ఆయన అన్నారు. అనంతరం తెలంగాణ సాధన కోసం అమరులైన అమరవీరులకు వారు అమరవీరుల స్థూపం వద్ద ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సొల్లు బాబు మిడిదొడ్డి రాజు మహిళా నాయకురాలు యేముల పుష్పలత తోపాటు పలువురు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 2వ వార్డులో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**బెల్లంపల్లి జూన్ 2 (నినాదం న్యూస్) :**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని 2వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి సబ్బని అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో తిలక్ స్టేడియం వద్ద మువ్వన్నెల జాతీయ జెండా ఎగురవేసి తెలంగాణ10వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు.అనంతరం మలిదశ,తొలిదశ తెలంగాణ ఉద్యమంలో తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తమ ప్రాణాలను ఆత్మార్పణ చేసిన అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు,చావు నోట్లో తలపెట్టి ఢిల్లీ నుండి గల్లీ దాక పాలకులను గడగడ లాడించి,సబ్బండ కులాలను,కార్మికులను, కర్షకులను, విద్యార్థులను,యువకులను,మేధావులను,చిన్నపిల్లల నుండి పండు ముసలి వరకు అందరిని ఏకం చేసి ప్రతి ఒక్కరి గుండెల్లో తెలంగాణ భావాన్ని నింపిన కెసిఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో అనే నినాదంతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన తెలంగాణ నేత జాతిపిత కెసిఆర్,అమరవీరుల త్యాగాలను ప్రజలకు వివరించారు.10సంవత్సరాలు పూర్తి చేసుకొని11వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న తెలంగాణ రాష్ట్రం సస్యశ్యామలంగా విరాజిల్లాలని ఆకాంక్షించారు.ఈ వేడుకల్లో 2వ వార్డు యువకులు,మహిళలు,ప్రజలు పాల్గొన్నారు.

## సామాన్యుడి చెంతకు సంక్షేమ ఫలాలు అదే కాంగ్రెస్ లక్ష్యం

### -మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు విజయలక్ష్మి





**మల్యాల, జూన్ 2(నినాదం న్యూస్) :**
సామాన్య ప్రజానీకానికి సంక్షేమాన్ని అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని మల్యాల మండల కేంద్రంలోని సోనియా గాంధీ గుడి వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఎందరో చేసిన త్యాగాలను చూసి సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారని, అందుకు గుర్తింపుగా మల్యాల కాంగ్రెస్ పార్టీ నాయకులు సోనియాగాంధీ గుడి కట్టడం గర్వకారణం అన్నారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించి పది సంవత్సరాల సందర్భంగా ఎంతో అభివృద్ధి చెందాల్సిన తెలంగాణ అభివృద్ధికి దూరమైందని అన్నారు. అంతకుముందు సోనియాగాంధీ గుడి వద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆనంద రెడ్డి జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. మల్యాల మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ అగంతపు రవళి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కొండగట్టు ఆలయ కార్యాలయం వద్ద ఆలయ కార్య నిర్వహణ అధికారి చంద్రశేఖర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దారం ఆదిరెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మణ చారి, దూదం రామాంజనేయులు, తాళ్ల హరినాథ్, శనిగారపు తిరుపతి, వీరబత్తిని పృథ్వీరాజ్, నేరెళ్ల సతీష్,పొన్నం మల్లేశం, గడ్డం నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.